

# వాళ్ళిద్దరు

వై. రాంబాబు గౌరాయ

ఆవేళ రాజాబాబు ఆఫీసుకు రాలేదు.

కారణం తెలియదు గానీ, ఎన్నాళ్ళైనా ఆఫీసుకు హాజరయ్యే మనిషి శెలవు చీటీ అయినా పంపించకుండా ఎగనామం పెట్టడంలో ఏదో పెద్ద కారణమే ఉండాలి

అయిదుకాగానే ఫైళ్ళన్నీ జాగ్రత్తగా షెల్ఫ్‌లోకి జేరవేసి, సెక్షన్ ఆఫీసరుగారి శెలవు తీసుకుని, బయటి ప్రపంచంలోకి అడుగు పెట్టాను. కాకాహోటల్లో కాఫీ పట్టించి, రాజాబాబు ఏకాంతవాసానికి బయలుదేరాను.

అతనులేడు లేడని గదిగుమ్మానికి వేలాడుతున్న తాళం చెప్పింది. ఆలోచన పరిపరి విధాలపోయింది.

ఆరోగ్యం బాగుండక అతను ఆఫీసుకు రావటానికి వీలుకాలేదనుకున్నాను నా ఊహ తప్పిపోయింది.

ఆలోచిస్తూనే నడుస్తున్నాను.

ఆఫీసులో అందరూ అతిముద్దుగా రాజాబాబని పిలుస్తారు.

గమత్తైన చమక్కులు గడియకొక్కటి చొప్పున అతిలాఘవంగా అతను విసరగలడు. దిగులనేది లేదు మౌనం ససేమిరా పనికి పడదు. సదా సరసోక్తులే. అనుక్షణమూ అద్భుతమైన చిరునవ్వుల జల్లులే చెప్పింది చెప్పకుండా అతను గంటకు కొన్నివేల జోకులు చెప్పగలడు నవ్వనని పంతం పట్టుక్కూర్చున్న పరమమూర్ఖుడ్నైనా అరక్షణంలో నవ్వించగల నేర్పు అతనికుంది. రాజాబాబు బిరుదాన్ని అతగాడికెవ్వరు ప్రసాదించారో తెలీదుగాని, అది అక్షరాలా అతనికి తగును.

అతను భారీమనిషికాదు. బహు నాజూకైనవాడు ఏమంత అందగాడు కాదు. అతని అందమల్లా అతని చిరునవ్వులోనే.

నవ్వని మీసకట్టు. సగం మడిచిన చేతులు. సాదాగా మాట్లాడడం అతనివల్ల కాదు సగం తెలుగూ, సగం ఇంగ్లీషూ పరధగా కలబోసి పరిగింపు జరిపిరమాదిరి

చక్కని చిరునవ్వుతో తాజా జోకొకటి విసిరి పరిసరాలను పరాచికాలతో ముంచెత్తడం అతని హాబీ.

అతని వ్యంగ్యధోరణికి అప్పుడప్పుడు మిత్రులు కొందరు ముఖాలు ముడుచుకున్నా రాజాబాబు తన సహజధోరణికి ఏమాత్రం నొచ్చుకోడు

అతనూ నేనూ ఒకేరోజున, ఏడాది క్రిందట ఆ ఆఫీసులో చేరాం. ఒకే ప్రాంతం వాళ్లం కావడం కారణంగా మా స్నేహం చిక్కనై మనసులు దగ్గరయ్యాయి.

అయ్యరు కరుణాకటాక్షాలతో వడ్డించిన మెతుకులు కొన్ని ముక్కుతూ మూల్గుతూ దిగమింగి, గదికి జేరుకొన్నాను.

రాజాబాబుకు పెళ్లికాలేదు. ఇద్దరం బ్రహ్మచారులుగానే కాలం గడుపుకొస్తున్నాము.

'పెళ్లి చేసుకోడమనేది జీవితంలో అందరూ వేసే తప్పటడుగు. మారేజ్ అయితే లైఫ్‌లో ఛామ్ పోతుంది గురూగారూ! మన సరదాలు మనవి కాకపోతాయి హీరోయిన్ కోరికలు తీర్చడంకోసం మనం లైఫ్‌ని తాకట్టు పెట్టేయాల్సొస్తుంది. మనస్సెలాగూ ఆవిడ పరమైపోతుంది. ఇక మిగిలేది—డామేజ్ చివరకు. మిగిలేది ఏమిటి చెప్పండి!'

ఇదీ రాజాబాబు ధోరణి.

గది తాళం తీస్తూ వరండాలోకి చూశాను. అటువైపు మెట్లమీద ఎవరో

# వాళ్లిద్దరు

కనిపించారు. ఇంటివారబ్బాయి కాబోలను కుని, 'చంద్రా!' అని పిలిచాను. సమాధానం రాలేదు. గదిలో లైటువేసి, పాంటు విడిచి, లుంగీ చుట్టుకుంటూ బయటికి వచ్చాను. మళ్ళీ— 'చంద్రశేఖరం!' అని పిలిచాను

మనిషిలో కదలిక కనిపించింది. రెండడుగులు వేశాను.

మెట్లమీద అడ్డదిడ్డంగా ఎవరో పడుక్కున్నారు. చిరు చీకటిలో ఎవరో తెలియలేదు దగ్గరకు వెళ్లి ముఖం చూస్తే— రాజాబాబు

'రాజాబాబుగారూ!' అని పిలిచాను తట్టి లేపుతూ.

రాజాబాబు చటుక్కున లేచి నిలబడ్డాడు. వరండాలోంచి, లైటు వెలుగులోకి తూలుతూ వొచ్చి, 'వచ్చారు సార్! నమస్కారం!' అంటూ గదిలోకి అడుగుపెట్టాడు. నిలబడలేనట్టు, మడత మంచంమీదికి వాలిపోయాడు.

అతని వాలకం చూస్తే అనుమానం కలిగింది.

'ఒంట్లో బాగులేదా?'

'ఒంట్లోకేమండీ—సలక్షణంగా ఉన్నాను. మనస్సు మాత్రం చెడింది. మెడిసిన్ ఏమిటో...'

గుప్పుమంది.

కుర్చీలో కూచుంటూ — 'ఆఫీసుకి రాలేదేం?' అనడిగాను అతను నవ్వాడు దేవదాసు నవ్వినట్టుగా ఉంది. పారమూ నట్టుంది. దగ్గాడు

'ఇదెప్పటినించి?' అనడిగాను, ఆశ్చర్యంనించి తేరుకోడానికి ప్రయత్నిస్తూ.

'నమస్కారం రామచంద్రంగారూ! క్షమించాలి. జేను తాగేను. తప్పు చేశాను అంటూ చేతులు జోడించాడు.

మాటలు ముద్దగా ఉన్నాయి. వశ స్వాధీనంలో లేదు ఏం మాట్లాడుతున్నాడో తెలీకుండా వాగేస్తున్నాడు.

'మనస్సు చెడిపోయింది సార్! మనస్సు చెడిపోతే మరేది దారి? గురూగారూ గొంతుక మండిపోయింది. మీరేం బాధపడొద్దు. డోంట్ వర్రీ! ఒక మనిషి గురించి మరో మనిషి కేర్ చెయ్యకూడదు మీ లైఫ్ మీది నా లైఫ్ నాది నాగురించి మీరేం వర్రీ కావొద్దు. నేను చాలా మంచివాణ్ణి గురూగారూ! కానం చేయను నన్ను నేనే దగా చేసుకున్నాను. ఇట్స్ రియల్లీ ఏ పిటీ!'

నాకు నిజంగా బాధనిపించింది. అతను మంచివాడే మనసెందుకో నొచ్చుకుంది. నొచ్చుకోకం విరిగుండాలి. అందుకే— అలవాటులేని ఈ పని చేశాడు.

జరిగిందేమిటో తరచి తరచి ప్రశ్నించినందువల్ల ఫలితంలేదు ఆవేశం అణగారితే, లోపలికి ప్రవహించిన దాని ప్రభావం నన్నగిల్లితే, అప్పుడు అసలు కథంతా దానంతటదే బయటికి వొస్తుంది.

ఆ ఉద్దేశంతోనే— 'రాజాబాబూగారూ! మీరు కాస్సేపు కన్ను మూయండి! మనసులో బాధ సర్దుకుంటుంది' అన్నాను.

రావణాసురుడి మాదిరి నవ్వాడు రాజాబాబు.

'కమ్మని కల కరిగిపోయింది గురూగారూ! మేన్ ప్రపోజెస్ అన్నాడు వాడెవడో! 'కలడు కలండనెడివాడి' సంగతి నిర్ధుంగా చెప్పలేను. నేనేం ఎక్స్‌పెరిమెంట్సు చేయలేదు. రుజూలు నా దగ్గరలేవు. జరిగిందంతా మాత్రం—మీరు నమ్మరు సార్ — కలగన్న దానికి కంప్లీట్ వ్యతిరేకం. డోంట్ మిస్టేక్ మీ! ఇవాళ మాటలు సరిగ్గా రావడంలేదు. ఎప్పుడో జరిగింది. దాని రిజల్ట్సు ఇవ్వళ. ఇవాళ అదంతా మళ్ళీ—



'శ్రైక్ వి పిక్చర్— యూ పిటేమీ ప్లీజ్!'— నా కళ్ళముందు కనిపించింది......'

మరి మాటలు రాలేదు. మత్తుగా ఒరిగాడు. ఒరిగినవాడు ఒరిగినట్టే గాఢ నిద్రలోకి జారుకున్నాడు.

రాజబాబు మనసు వెన్నే అయితే—అది కరిగిపోయింది. అతని చిత్తం చిత్రమైన అద్దమే అయితే—అది పగిలిపోయింది. కాకపోతే అతనీమాదిరిగా వ్యవహరించడు.

సిగార్ కాల్చడం అతని దృష్టిలో దుర్వ్యసనంకాదు. దాహంవేస్తే మంచినీళ్ళు తాగక తప్పదుగదా అంటాడతను; పేకాట అతనిదృష్టిలో పిచ్చికాదు. క్రీడారంగంలో విజయంకోసం క్రీడాకారుడెంత శ్రమిస్తాడో పేకాటలో ఆటగాడూ అంతే తాపత్రయపడతాడని వాదిస్తాడు. కొత్తగా అతని కివ్వాడు కోరి తెచ్చుకున్న జబ్బుగా మద్యపానాభిలాష జతపడింది. పాపం! అతను తప్పుచేశానని ఒప్పేసుకున్నాడు. నా బాధ అదికాదు. తాగాలన్న కోరిక వెనక నిలుచున్న నిడుపాటి వ్యథ తాబూకు ఛాయలు లీలగా పన్నాక్రమించుకుంటున్నాయి.

ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదు — కన్ను తెరచే సమయానికి కొకొకో కావు కావు మనడంమాత్రం వినిపించింది. మంచంమీద రాజబాబులేడు. బయట మెట్లమీద లేడు. ముఖం చూపించడానికి సిగ్గుపడి, ముందుగానే అతను గదికి జారుకుని ఉండాలి.

సమయంకాగానే కార్యాలయానికి హాజరయ్యాను. రాజబాబు దస్కత్తు చేయవలసినచోట హాజరుపట్టీలో అతగాడి సంతకం లేదు.

సీట్లో కూచున్న మాటేగాని, చికాగ్గా ఉంది. సెక్షన్ ఆఫీసరు ఏదో అత్యవసరమైన పని చెప్పబోతే ఆయన పైన విసుక్కున్నాను. లేచి, రాజబాబు సీటుదగ్గరకు వచ్చాను.

'రాజబాబుగారి రిజిగ్నేషన్ ఆఫీసరుగారి టేబిల్‌మీదుంది సార్!' అన్నాడు ఫ్యూను పెంచలయ్య.

రాజబాబు ఉద్యోగానికి రాజీనామా చేయవలసినంత గొప్ప ప్రమాదం ఏం ఏర్పడింది? నాకు నిజంగా తల తిరిగింది.

'కమ్మనికల కరిగిపోయింది గురూగారూ!' అన్నాడు రాజబాబు రాత్రి దేవదాసుపోజులో.

అనగా...??


రాజబాబు మరిచిపోడు. మంచి మనసున్నవాడు. కారణం యిదని యిదమిత్థంగా స్పష్టంకాకపోయినా అతని చిరునవ్వులకేదో ప్రమాదం వాటిల్లింది. కాకపోతే అతను తన ఉద్యోగానికి రాజీనామా యివ్వవలసిన పనిలేదు.

సెక్షన్ ఆఫీసరుగారి పర్మిషన్‌తో బయటపడి రాజబాబు గదికి వెళ్ళాను. గది గుమ్మానికి తాళంలేదు. తలుపులు తెరిచి చూస్తే గదిలో సామానేంలేదు. ఇంటివారి నడిగితే, రాజబాబు ఉదయమే గది ఖాళీచేశాడని తెలిసింది.

అతనికి విచారం అన్నపదానికి అర్థం తెలీదని నమ్మాను. అతని చిరునవ్వు అందమైందనీ, అది చెరగదనీ నమ్మాను. మంచి మనసున్నవాడికి రాజబాబు మంచి నమూనా అని నమ్మాను.

నా గదిలో, ఒంటరితనంలో, పైకప్పు వంక చూస్తూ రాజబాబు అంతర్యాన్ని గుణిస్తున్నాను.

అతని చిరునవ్వుల వెనక ఎంతటి విషాదాగ్ని!! అతని చెమక్కుల వెనక ఎంతటి విచారజ్వాల!!

FOSAS 1800 TE

మాటలు—చెప్పవలసిన బాధ్యత నామీదుంది.

'మా స్నేహితుడొకడున్నాడు ఎప్పుడూ నవ్వుతూనే ఉంటాడు ముఖం మీద విచారం అనేది వచ్చుకైనా కన్పించదు. అతన్నొక సారి అడిగేను—మనసుండబట్టలేక—'నాయనా! నీకేం విచారం లేదా?' అని. లేదనలేదు వాడు ఒక పెద్ద లెక్చరిచ్చాడు 'ఏడుపనేది మనిషి జన్మహక్కు సార్! నవ్వగలిగినవాడికి విచారం విటమిన్ లాంటిది. సమస్యలు నంతోషాన్ని రెట్టింపు చేయాలి దేర్ లైస్ ది (గేట్ నెస్ ఆఫ్ మాన్' అంటూ. అది నిజంగా నిజం. అక్షరాలా నిజం.'


మార్గో సబ్బు ఒక్కటే ఒక్క శుభ్రపరచడానికేగాక ఎంతో వుపకరిస్తుంది. చలికాలంలో గాని ఎండాకాలంలో గాని చర్మాన్ని రక్షిస్తుంది

# ఎందుకంటే మార్గోలోనే వేపనూనే వుంటుంది






మార్గో సబ్బు మరుగు వెన్నలా వుంటుంది. సహజమైన వేపనూనె సమృద్ధిగా వుంటుంది. లావణ్యంతో చర్మాన్ని పోషించడానికి కావలసిన జిడ్డు పదార్థము. వేపయొక్క పూతినాశక గుణములు అంటురోగములను రానియదు. మార్గో చర్మాన్ని మృదువు పరచి మచ్చలను పోగొడుతుంది అంతేగాక మార్గోలోనున్న దుర్గంధాన్ని పోగొట్టే వేపనూనె గంటలకొద్దీ తాజాగా నవనవ లాడింపజేస్తుంది హానికరంగాని వెన్నవంటి మార్గో సబ్బు మీ కుటుంబమంతటికి ఎంతో వుత్తమమైనది!

## మార్గో సబ్బు

మీ చర్మాన్ని
మృదువుగాను,
సున్నితముగాను వుంచును

కలకత్తా కెమికల్స్ వారి తయారీ

CCM/4183

'ఏడుపనేది మనిషి జన్మహక్కా? గొప్పగా చెప్పాడు మీవాడు' అన్నాడు తలెత్తకుండానే రఘు.

పెసరట్లు జోడీని వేడివేడిగానే లాగించి, కాఫీ కషాయాన్ని అత్యంత ప్రమోదంతో అంచెలంచెలుగా సేవించి, మళ్లీ గదికి చేరుకున్నాం.

ఇంతసేపటికీ రఘు మనసు విప్పడం లేదు. జరిగిందేమిటో వినాలని నాకు ఆత్రం ఆగడంలేదు. ఆమాటా ఈమాటా సాగింది.

'అన్నట్టు రఘూ మీ ఆవిడ పుట్టింట్లోనే ఉందేమిటి?'

రఘు చాలసేపు సమాధానం చెప్పలేదు.

'పెళ్లి సెటిలైంది. రేపో మాపో రావొచ్చు' అన్నాడు.

'పిల్లలా?'

'ఒక్కడు.'

'ఒక్కగా నొక్క కొడుకు. ప్రేమలకుప్ప భార్య. ఇండియాలో నన్ను మించిన అందగాడు లేడు మరెందుకురా బాబూ! విచారం'

ఏడుపులాంటి నవ్వొకటి నవ్వి, 'ఇండియాలో నా అంతటి అదృష్టవంతుడు లేడనుకున్నాను కాని—'ఇప్పుడు — నావంటి దురదృష్టవంతుడు మరెవ్వడూ లేడని నిర్ధారణ చేసుకున్నాను' అన్నాడు. అనేసి, 'మత్తుగా ఉంది. ఓ కునుకు తీస్తే ఒళ్లు తేలిగ్గా ఉంటుంది నీకూ నిద్రొస్తే అలా ఒరుగు' అంటూ ఆవలించి, మెల్లగా కన్ను మూశాడు.

గదిలో అటూయిటూ పచార్లు ప్రారంభించాను. రఘూ మనస్సులోని బాధేమిటో నాకై నేను గ్రహించాలిగాని — అతగాడు నోరువిప్పి—'ఇదీ సంగతి' అని చెప్పేదారి కనిపించడంలేదు.

ఏం చేయాలి?

గదిలోంచి వసారాలోకి దాని వెనక పూల మొక్కలు అడవిలాగ అల్లుకున్నాయి గదిలో పుస్తకాల షెల్ఫుంది. షెల్ఫులో పుస్తకాలు చిందరవందరగా ఉన్నాయి. పుస్తకాలు అందంగా అమరిస్తే గదికి అందం. సర్దుతూ ఉంటే చటుక్కున ఏదో పుస్తకంలోనుంచి ఒక కాగితం బయటపడింది. బాగా నలిగింది. అనేకసార్లు మడిచి విప్పి, చదివినట్టుంది.

'ఈ ఉత్తరం చదివాక మీ మనస్థితి

## వాళ్లిద్దరు

ఏవిధంగా ఉంటుందో ఊహించగలను. అయినా, నా ఆశ చంపుకోలేను. మీ తప్పేం లేదు. నన్ను మీరు ప్రాణంకన్న ఎక్కువగా ప్రేమించారు. అది ప్రేమ అని మాత్రం నేననుకోను. నేనంటే మీకు విపరీతమైన వ్యామోహం. నేను అందకత్తెనని నాకు గర్వంలేదు నామీద నాకు జాలి. నా బ్రతుకు దానిదారిన అది నడిచింది. అది నన్ను మోసగించింది.

మేనత్తకొడుకు నన్ను కోరుకున్నాడు. అమాయకుడు అతనంటే నాకు జాలి నేను అతన్ని ప్రేమించలేకపోయాను. జాలి—ప్రేమా రెండూ వ్యతిరేకభావాలు అనేక పుస్తకాలు చదివినందువల్ల నాలో విపరీతమైన భావాలు పేరుకున్నాయి. ఏవిషయంలోనూ సంతృప్తిపొందలేని స్వభావం నాది. సరిపెట్టుకోలేను. ఏదో పొందాలి జీవితం నిత్యనూతనంగా సాక్షాత్కరించాలి అందుకే — అత్తకొడుకు నాకు అతి చౌకగా కన్పించాడు

పెద్దలు నాతో సంప్రదించలేదు. నీకు పెళ్లి అన్నారు. తాంబూలాలు పుచ్చేసుకున్నాం అన్నారు. మీరేమో మూడుముళ్లూ వేసేశారు. నా మనసేమిటో రవంతైనా గమనించడానికి మీరు ప్రయత్నించలేదు.

### ఉల్లిపాయ పచ్చికూర

కావలసిన వస్తువులు—కొలతలు (నలుగురికి)

| | | |
|---|---|---|
| ఉల్లిపాయలు | — | 225 గ్రా |
| కొత్తిమీర | — | ½ కట్ట |
| పచ్చిమిరపకాయలు | — | 5 గ్రా |
| నిమ్మకాయలు | — | 15 గ్రా |
| ఉప్పు | - | సరిపడినంత. |

పద్ధతి. —

ఉల్లిపాయలు కొంచెం పెద్ద ముక్కలుగా తరుగుకోవాలి. కొత్తిమీర, పచ్చిమిరపకాయలు తరిగి ఉల్లిపాయల ముక్కలతో కలిపి, నిమ్మరసం పిండి, ఉప్పు వేసుకోవాలి.

తొలిరాత్రి మిమ్మల్ని ప్రతిఘటించినప్పుడైనా మీరు ఆలోచించవలసింది

నా మనసులో భర్త అంటే ఒక రకం రూపం ఏర్పడింది అతగాడెవరో యిప్పుడు చెప్పి ప్రయోజనం లేదు. అతని అన్వేషణలోనే యిప్పుడు యిల్లు విడిచి వెళిపోతున్నాను.

నన్ను పిచ్చిదాన్ననీ, కాముకి అని మీరు అనుకుంటే అనుకోవొచ్చుగాక! ఎవరేమనుకున్నా నాకు భయంలేదు నాక్కావలసింది అతనొక్కడే

ఏడాది క్రితం మన పెళ్ళయింది. ఇన్నాళ్ళు మీతో కాపరం చేసినా, నాకున్న ఒకే ఒక కోరిక ఏమిటో మీరు తెలుసుకోలేకపోయారు.

ఈ విషయం మా పుట్టింటివారికి మీరేం తెలియజేయకండి. క్రమంగా వాళ్లకే తెలుస్తుంది...'

ఆ ఉత్తరంలో మరి అక్షరాలు కనిపించలేదు అప్పటికే నా మెదడు గజిబిజి అయిపోయింది ఆ ఉత్తరాన్ని జాగ్రత్తగా మడిచి, పుస్తకంలో పెట్టాను.

ఆ ఉత్తరం, పదిరోజుల క్రితం రాసింది.

రఘు విషయంలో ఒక గొప్ప ఘోరం జరిగింది.

పెళ్లాం దేశంమీద పడితే, పుట్టింటికి వెళ్లిందని చెప్తాడు. పిల్లా పీచూ లేక పోయినా కొడుకొకడున్నాడంటూ బొంకాడు. అతని అంతర్యమేమిటో తెలియదుగాని—రఘు మానసికంగా అస్వస్థుడయ్యాడన్నది మాత్రం స్పష్టం.

గదిలో పచార్లు ప్రారంభించాను.

కథానాయిక అతి విచిత్రమైన మానసిక దౌర్బల్యానికి గురైంది. ఆమె మనస్థితి అంత విచిత్రంగానూ వికృతి చెందడానికి ఆధునిక నవలాసాహిత్యం కారణమైయుంటుందన్నది ఆమె అంగీకరించింది.

మానసికంగా ఎదగడానికి మంచి పుస్తకాలంత దోహదం లేనట్టే, దిగజారడానికి కొన్ని పుస్తకాలు అంతగానూ దారి చూపిస్తాయి.

అంతసేపూ అలా తిరుగుతూనే ఉన్నాను. ఆలోచనలూ అలా గిరికీలు కొడుతూనే ఉన్నాయి,

'మెట్నీకి పోతే బాగుంటుందేమో!'

అన్నాడు రఘు మెలకువ వస్తూనే.
రఘు మనస్సు యిప్పుడు స్పష్టమై పోయింది. అతను మనశ్శాంతికోసం తపి స్తున్నాడు. హాయికోసం అతను తాపత్రయ

పడుకున్నాడు.
భోజనం ముగించుకుని సినిమాకు వెళ్ళాం
ఆ సాయంకాలం వీధులన్నీ తిరిగి—విసి

గేటే వరకూ తిరిగి తిరిగి, రాత్రి తొమ్మిది గంటలకు యిన్ని మెతుకులు గతికి, వచ్చి నిద్ర కుపక్రమించాం.
'నువ్విక్కడ గడపడం ఏమంత మంచిది





SUNSILK is the only shampoo that works like a cosmetic. It contains a special hair conditioner to build beautiful texture into your hair—leaving it sunny...silky...Sunsilky. And no matter what kind of hair you have, there's a special SUNSILK to suit it. So know your hair—and know your SUNSILK. It's part of the art of being beautiful.

*Now available in economy size also*

**Sunsilk cares for every kind of hair... Greasy, Dry or Normal**

UNTAS-SS.12-140 (A)

*A Quality Product by HINDUSTAN LEVER*

గాదు. కొన్నాళ్ళపాటు నాతో ఉండు' అన్నాను.

అతను ఒప్పుకోలేదు. బలవంత పెట్టాను. మౌనం వహించేడు.

'అలా అలా తిరిగొద్దాం. నేనూ శలవు పెడతాను. నానా ప్రదేశసందర్శనంచేతనైనా నీ మనస్సులో బాధ పోతుందేమో' అన్నాను.

మరునాడు రాజమండ్రి బయలుదేరాను. నాలుగురోజులు పోయాక హైదరాబాదుకు వస్తానని రఘు మాటిచ్చాడు.

ఆ ఊళ్ళో బస్సు దిగి—కిళ్ళీబడ్డీదగ్గర ఆసామీ అడిగితే—మూసాని సంతదూరంలో రాజాబాబు యిల్లు కళ్ళబడింది.

అయ్యావారు అరుగుమీద బాసింపట్టు వేసుక్కూర్చుని పులిమేకా ఆడుతూ సాక్షాత్కరించారు. నన్ను చూస్తూనే అతగాడు కిందకు దూకాడు.

'అరరే—ఏమిది? అప్పంగా రామచంద్ర ప్రభువులిటు విచ్చేశారా? ఏమదృష్టం!! వియ్ ఆర్ రియల్లీ గ్రేట్ ఫుల్ టుయూ!' అంటూ నన్ను చుట్టేసుకున్నాడు.

'రండి రండి — అలా నిలబడిపోయారేమిటి!' అంటూ లోపలికి దారి చూపించాడు.

# వాళ్ళిద్దరు

కాస్త సేదదీరి, కాఫీలుసేవించి నావిట్లో వాలుకుర్చీల్లో జేరాం. ఆఫీసు గురించి కబుర్లు సాగాయి.

'అన్నీ సస్పెన్స్ కథలే ఎదురౌతున్నాయి. అమాయకుణ్ణి—అర్థంచేసుకోలేకపోతున్నాను. చిన్ననాటి గురువులైనా లేరు—టీకాతాత్పర్యాలు తెలియజెప్పడానికి' అన్నాను

అలా అన్నానో లేదో అతని ముఖం రంగులు మారింది. ఈలోగా భోజనానికి పిలుపొచ్చింది.

రాజాబాబుకు తండ్రి లేడు. తల్లిమాత్రం ఉంది. పెళ్ళి కావలసిన ఇద్దరు చెల్లెళ్ళున్నారు. చిన్న చెల్లెలు భోజనాలు వడ్డించింది. పూతరేకుల చుట్టలు నాలుగూ అతి సులభంగా లోపలికి జారుకున్నాయి. వంటకాల్లో అమృతమే కలిపారో ఏమో—అద్భుతమైన రుచి. అమాంతే అంటూ మోతాదుకు మించి పట్టించాను.

భుక్తాయాసంతో మధ్యాహ్నమంతా నిద్ర.

సాయంకాలం నీరెండలో జామితోటలో—అసలు కథ కదిపాను:

'సంగతేమిటో సవిస్తరంగా చెప్పండి రాజాబాబుగారూ' అన్నాను.

అతను తటపటాయించలేదు. చెప్పడం ప్రారంభించాడు.

రచయిత అతినేర్పుగా అల్లిన కథలాగా—సంఘటనలతో సహా—సంభాషణలతో సహా—చెప్పుకు పోతున్నాడు.

ఎంత విచిత్రమైన కథ!!

ఎవ్వరూ ఊహించని ముగింపు.

వింటున్నాను.

అనూరాధ అతని మేనత్తకూతురు. రాజాబాబుకు ఆమె అంటే విపరీతమైన యిష్టం. ఆమెను పెళ్ళి చేసుకోవాలని ప్రయత్నించాడు. అనూరాధ చేసుకోనంది.

'నేనంటే అనూకు యిష్టంలేదని అనుకోవద్దు సార్ ! నేనంటే అనూకు ప్రాణం. ప్రాణంకంటె ఎక్కువ. నాకోసారి టైఫాయిడ్ వొచ్చింది గురూ గారూ. అప్పుడు నన్ను తల్లిలాగా సాకింది. యూ కాంట్ బిలీవ్ యిట్ నాకు తగ్గిపోయాక ఆమెకు టైఫాయిడ్. అనూ నన్ను పెళ్ళాడనంది. ఎందుకో ఇప్పటికీ నాకర్థంకాదు. అది అందగత్తె. నేను వికారంగా తెనే! చిన్నప్పట్నించీ కలిసిమెలిసి తిరిగాం. గిల్లికజ్జాలాడుకున్నాం. అవన్నీ అనూ మరిచిపోయుంటుందని అనుకోడానికి వీల్లేదు. షి కాంట్ ఫర్‌గెట్ మై లవ్. అయినా—అనూ ఉన్నదున్నట్టు చెప్పింది—నిన్ను నేను కోడం ఇంపాజిబుల్ అని. నేనూ అదే నిర్ధారణకు వచ్చాను. జీవితంలో పెళ్ళిమాటెత్తకూడదనుకున్నాను. ఆ మాటే అనూతో చెప్పాను—నీ కిష్టమైతే నీమొగుణ్ణవుతాను. లేదా, నేను బ్రహ్మచారిగనే ఉండిపోతాను అని. పెద్దలంతా ఆమెకు మేరేజ్ సెటిల్ చేశారు. ఏడాది కిందట రఘుతో పెళ్ళైంది.'

తెల్లని మేఘంముక్క చంద్రుణ్ణి కప్పినట్టుంది. వెన్నెల మసక మసకగా ఉంది. ఆ చిన్నివెలుగులో రాజాబాబు ముఖంలో భావరేఖలు కనిపించడంలేదు.

'ఏడాది కిందట రఘుతో పెళ్ళైంది' అని విని, ఉలిక్కిపడ్డాను.

రఘు కథకు రాజాబాబు కథతో ఇక్కడ సంబంధం కలిసింది.

'వాళ్ళెక్కడుంటున్నారు?' అనడిగాను.


## కావలెను

ఈ క్రింది స్థలములలో ఆంధ్రపత్రిక, ఆంధ్రసచిత్ర వారపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు ధరావతు కట్టుకల న్యూస్ ఏజంట్లు కావలెను.

| ఊరు | జిల్లా |
| --- | --- |
| బూర్గంపహాడ్ | ఖమ్మం. |
| నేలకొండపల్లి | ,, |
| ములుగ్ | ,, |
| అశ్వారావుపేట | ,, |
| రామన్నపేట | నల్లగొండ |
| తాండ్రపల్లి | ,, |
| కల్వకుర్తి | మహబూబ్‌నగర్ |
| వనపర్తి | ,, |
| కోటగిరి | నిజామాబాదు |

వివరములకు :
మేనేజరు
ఆంధ్రపత్రిక
మద్రాసు

'రఘు వరంగల్లులో ఇంజనీరింగ్ కాలేజీలో పన్జేస్తున్నాడు. అనూరాధ ఉత్తముడికి యిల్లాలై జీవితాన్ని పండించుకుంటుందని ఆశపడ్డాను. కాని—ఆ ఆశకూడా నెరవేర లేదు.'

ఆగేడతను.

అనూరాధ నలభై రోజుల క్రితం రాసిన ఉత్తరం నా కళ్లముందు కదలింది

'నా బ్రతుకు దాని దారిన అది నడిచింది అది నన్ను మోసగించింది' అని రాసింది అనూరాధ.

'నేను తాగినరోజున అనూరాధ కన్పించింది అనూరాధని ఆ సిట్యుయేషన్‌లో చూస్తానని అనుకోలేదు.'

అతనిగొంతు వొణుకుతోంది.

*   *   *

రాజాబాబు ఆరోజున ఆఫీసుకు వొస్తూంటే కనిపించింది అనూరాధ. రఘూ, ఆమె హైదరాబాదు వచ్చారని అనుకున్నాడు చాలాకాలం తరవాత కనిపించింగి గదాని పిలిచాడతను. రిక్షా ఆపుచేసి మాట్లాడింది. ననతో రమ్మంది.

అనూరాధ రాజాబాబు ఒళ్లోపడి భోరున ఏడిచింది. రాజాబాబు శిల అయిపోయాడు. జరిగిందంతా అతనికి కలగా ఉంది

అనూరాధ మేనత కొడుకును ప్రేమించలేదు కట్టుకున్నవాడిని ప్రేమించలేదు. ప్రేమించినవాడికోసం సలక్షణమైన సంసారాన్ని ఏదుచుకు వచ్చింది.

అతనిపేరు ప్రసాదరావు

ప్రసాదరావు చాలాకాలం రాజాబాబు స్వగ్రామంలో మేనమామల యింట్లో పెరిగాడు. అప్పుడే అనూరాధకూ అతనికీ జత కుదిరింది.

ప్రసాదరావుకు బోలెడంత ఆస్తి ఉంది. బోలెడన్ని వ్యసనాలున్నాయి. నగరంలో బంగారం పండే బిజినెస్ ఉంది. అతను హైదరాబాదులోనే ఉంటున్నాడని విని ఆమె అతని దగ్గరకు వచ్చింది. మంచి మాటలాడి ఆమెను లోబరుచుకున్నాడు.

తనూ, ప్రసాదరావూ పెళ్లిచేసుకోవాలని తహతహలాడిపోయింది అనూరాధ అప్పటికే అతనికి పెళ్లైంది. ఇద్దరు పిల్లలు.

పదిరోజులు గడిచాక తాగిన మైకంలో ప్రసాదరావు సంగతి చల్లగా బయట పెట్టాడు.

ప్రసాదరావు సర్వగుణభూషితుడు అనూరాధ క్రమంగా గ్రహించింది—తను జీవితంలో మోసపోయానని

జీవితంలో మోసపోయానని చెప్పుకుని ఏడ్చింది అనూరాధ.

'నువ్వు నన్ను నిజంగా ప్రేమించావు. పెళ్లి చేసుకోవాలనుకున్నావు పాపిష్టి దాన్ని నీ జీవితం నాశనం చేశాను ఆయన నన్ను చేసుకున్నారు. పూలతో పూజించారు ఆయనను మోసం చేశాను కడకు—ఒక తాగుబోతునీ, జూదగడినీ నమ్మి నా జీవితాన్ని నాశనం చేసుకున్నాను' అని ఏడ్చింది అనూరాధ

రాజుబాబుకు కళ్లనీళ్ల పర్యంతమైంది. అనూరాధ కన్నీళ్లు తుడిచాడు గాఢంగా కౌగలించుకున్నాడు

'రా అనూ! ఈ పాపకూపంలోంచి దూరంగా వెళ్లిపోదాం వెర్రి వ్యామోహాలకు లోబడిపోయి నువ్వు మోసపోయావు. నువ్వు కన్నీటితో, కష్టాలతో బ్రతుకు గడపడం నేను సహించలేను. నీ జీవితం నిన్ను దగా చేసింది. ఈ స్థితిలో నిన్ను వదలలేను. రా! ఎక్కడికైనా వెళిపోదాం' అన్నాడు రాజుబాబు.

అనూరాధ అందుకు ఒప్పుకోలేదు.

'నేను ఒక మనిషిని నమ్ముకున్నాను. ఆయనకూ అన్యాయం చెయ్యలేను. నా గీత యిలా ఉంది యిలానే జరగనీ! పండంటి సంసారాన్ని బజారుపాలు చేసుకొని ఈ నరకంలో అడుగుపెట్టాను. ఇంతకన్నా కష్టం ఇంకేం రాదు. నేను చేసుకున్నదానికి సరైన ఫలితం అనుభవించాలి. నన్ను మళ్లీ మామూలు జీవితంలోకి తీసుకెళ్లకు. నన్ను యిక్కడే ఉండిపోనీ' అంటూ వెక్కి వెక్కి ఏడ్చింది అనూరాధ.

అందమైన అనూరాధ అలా ఏడవడం అతను సహించలేకపోయాడు జీవితంలో నీతిని పోగొట్టుకున్న అనూరాధ ప్రేమించిన వాడికోసం అన్నీ వదులుకున్న అనూరాధ. ఆ అనురాధకోసం రాజుబాబు కొట్టుమిట్టాడిపోయాడు


*   *   *

'అనూరాధ జీవితం అన్యాయమైపోయింది గురూగారూ! కథల్లో జీవితాలకూ నిజమైన జీవితాలకూ తేడా ఉంటుందని అనూ రికగ్నైజ్ కాలేదు. ప్రేమ ప్రేమ అంటూ వెర్రి వ్యామోహంలో పడిపోయింది. ఎంత చెప్పినా వినిపించుకోలేదు నాతో రానంది ఆరాత్రే నేను తాగేను సార్! మనశ్శాంతికోసం, జరిగిందంతా మరిచి



# ప్రాణిపధం

జమ్మి కోనేటిరావు




నిజం చెప్పాలంటే ఎంత అసహ్యంగా ఉన్నా గబ్బిలాలు మనకు ఎంతో ఉపయోగకరమైనవి. ఎన్నో కీటకాలను సంహరించి పంటలను రక్షిస్తూ ఉంటాయి కాని దక్షిణ అమెరికాలో నివసించే వాంపైర్ గబ్బిలం మాత్రం అతి ఘోరమైంది ఇది చిన్నదే. కేవలం మూడు అంగుళాల పొడవుంటుంది రెక్కలు ఆరేసి అంగుళాలుంటాయి ఇది పగలంతా గుంపుల్లో గుహల్లో నివసిస్తుంది. రాత్రి బయటకు వచ్చి పశువుల మీదకు దాడి చేస్తుంది. వాటిని కరచి రక్తం పీల్చి వేస్తుంది. వెచ్చని రక్తం దీని ఆహారం గుర్రాలు గొర్రెలే కాకుండా మానవుడు కూడా దీని దాడికి గురి అవుతాడు. అంతేకాదు. దీనివల్ల 'పిచ్చికుక్క' వ్యాధి అని మనం పిలిచే 'రేబీస్' క్రిమి దురదృష్టకరమైన ఆ పశువుల్లో ప్రవేశిస్తుంది. లక్షలాది పశువులు ఏటేటా చనిపోవడం కోట్లకొలది డాలర్ల నష్టం కావడం సంభవిస్తోంది.

దశాబ్దాల తరబడి శాస్త్రజ్ఞులు దీన్ని అరికట్టడానికి కృషి చేస్తూనే ఉన్నారు. ఇటీవల వారు ఒక మంచి ఆయుధం కనుగొన్నారు. ఈ గబ్బిలానికి అత్యంత ప్రీతి-రమైన ఆ 'రక్తం' మీదనే ఈ ఆయుధాన్ని ప్రయోగిస్తున్నారు డైఫెనాడియోన్ అనే రా మందు గబ్బిలానికి రక్తస్రావం కలిగజేసి మరణం తెచ్చిపెడుతుంది. ఈ మందు పశువులకి ఇవ్వడం వల్ల, అది పశువుల రక్తంలోకి పోతుంది. పశువుకు దీనివల్ల హాని కలగదు 3 రోజుల్లో ఆ మందు విసర్జించబడుతుంది కాని రక్తం ద్వారా దాన్ని పీల్చుకొన్న గబ్బిలం చనిపోవడం సంభవిస్తుంది అంతేకాదు చచ్చిపోయిన ఈ గబ్బిలాన్ని మిగతా గబ్బిలాలు నాకుతాయి. దీని వల్ల వాటి శరీరంలోకి కూడా ఈ మందు చేరుతుంది. అలా వాటి మరణం అంచెల మీద పోతుంది

పోడంకోసం తాగేను అనూరాధ లైఫ్‌లో సుఖంగా ఉంటుందనుకున్నాను. నరకంలో దూకేసి నన్ను మోసగించింది. భాగ్యనగరంలో ఉంటే, అనూరాధ పడే కష్టాలు చూడాలి. అందికే తెల్లవారుతూనే మా ఊరికి బయలుదేరాను.

బాగా చీకటిపడింది ఆ చీకట్లో జామిచెట్లు నల్లగా ఉన్నాయి. పైన ఆకాశం దట్టమైన మేఘాలతో నల్లగా ఉంది.

## వాళ్ళిద్దరు

రాజాబాబు మనసూ నల్లగా ఉంది.

ఇంటికి బయలుదేరాం.

నా ఆలోచనలన్నీ అనూరాధ మీదికి మళ్ళాయి. ఆమెను ఒకసారి చూస్తే బావున్ను. అందానికి చపలత్వం అనాదిగా వాస్తున్న గుణవిశేషమే. అయినా—అనూరాధ కథ విచిత్రంగా ఉంది. అసహజంగా ఉంది.

తనను ప్రాణాధికంగా ప్రేమించిన బావను గుర్తించలేకపోయింది. కట్టుకున్నవాడిని, కళ్లలో నిలుపుకుని పూలతో పూజించుకుంటున్నవాడివి ప్రేమించలేకపోయింది. పుస్తకాలు నేర్పిన ప్రేమ వ్యాసంలో పడి, పైపై మెరుగులే నిజమన్న భ్రమలో, ప్రేమకోసం త్యాగం చేస్తున్నా నన్న మాయలోపడి, మోసపోయింది. ఆమె ఒక విధంగా అమాయకురాలు.

అనూరాధ అందమైనదే. ఆమె మనస్సు మాత్రం అందమైంది కాదు ప్రేమకోసం తన జీవితాన్ని ఆమె త్యాగం చేసింది కాని —ఆమెకోసం యిద్దరు మంచివాళ్లు మోసపోయారు ఆ విధంగా ఆమె నిజంగా దుర్మార్గురాలు.

ఆ చీకట్లో రాజుబాబు మెల్లగా చెప్పాడు—

'అనూరాధ నాదే అనుకున్నాను. కాకుండా పోయింది. నాకేదో ఆ బాధ నిత్యాగ్నిహోత్రంలా ఉంది అది మరిచిపోడానికి ప్రయత్నించాను. నేను కాకపోయినా అనూరాధైనా హాపీగా, సంతృప్తిగా బతుకుతోందన్న సంతోషం ఉండేది. ఆ సంతోషంతోనే చిరునవ్వులు నేర్చుకున్నాను నా బాధని మరిచిపోడానికి మాటిమాటికీ నవ్వగడం నేర్చుకున్నాను. అనూరాధలాగే నేనూ సుఖంగా, హాయిగా బతుకుతున్నా నన్న భ్రమలో నటించాను జరిగిపోయిందంతా ఒక డ్రామా గురూ! నావన్నీ చిరునవ్వులై పోయాయి. అనూరాధ జీవితం అమావాస్య అయిపోయింది. దాని బ్రతుకు ఎందుకూ కొరగాకుండా పోయింది. నాకీ చిరునవ్వులూ వొద్దు — ఈ డ్రామా వొద్దు ఐ కాంట్ యాక్ట్ ఎనీ మోర్. నేను రాజాబాబును కాను గురూగారూ! ఆ పేరుతో ఎప్పుడూ పిలవకండి. నా అసలు పేరు వరసరాజు. వరసరాజనే పిలవండి సార్!'

ఆ ఆవేశం చూస్తే ఆశ్చర్యం వేసింది.

అతని గుండెలు కన్నీరు కారుస్తూ ఆ చీకట్లో అతి స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. ●